ఉ. మానిని వింటివే మన కు
మారుని ధీజవ మెల్ల దైవతే
శానుని దేశికుం గెలువఁ
జాలిన పండిత మాన్యు లందరున్
గానుక లీయ గెల్పుఁగొనెఁ
గాంచితి మాతని పుత్త్రుఁ గాఁగ నీ
సూనుని పుట్టుకన్ గులము
శోభిలె నేమని చెప్ప నేరుతున్. 42

క. ఎంతటి పాండిత్యం బాఁడో ?
యెంతటి ప్రజ్ఞ యొకో ? యొక్కఁ డేనియు సభలో
వంతునకును రా నోపెనె
కాంతా ! మన తపము నేఁడుగద ఫలియించెన్. 43

చ. హృదయమునందు మెచ్చెదను
నే నది నెమ్మది నాపికొంచు న
య్యదనున నాతఁ డెంత ఘనుఁ
డంచును పై కవి యేల యన్న, సం
పదయును, భార్య సుందరత,
పట్టి మహత్త్వము ప్రాజ్ఞుఁ డెన్నఁ డె
ల్లదు చెలిమిన్న ! యియ్యది క
ళావిదు లంద తాజింగి నట్టిదే ? 44

పండితాఖండలుని నన్ను బరువు చెడఁగఁ
బలుకు నీతఁడు దోషి. యా స్పలుకు నిజము. 52

ఉ. కావున విని నెట్లయినఁ
గాలుని సద్మముఁ జేరఁ బంపుటే
భావన సేయ మేటి పని,
ప్రస్థరమా! యిఁక నొక్క వ్రేటునన్
నీ వరణీయశక్తిని గ
ణింపఁగ శీఘ్రము నూరు వక్కలై
లావు దొఱంగఁ జేతు మది
రంజిల, నంచు వచించు లోపలన్. 53

గీ. తండ్రి వధియించెడి విఘ్నముఁ దలఁపఁ జేర్చి
యెంత మోసంబు జరుగు నేఁ డింత యఘము
జేరు నా కని యటుపైఁ బౌరుషంబు
రూపమున గన్న భారవి రోష ముడిగి. 54

క. దిగివచ్చి తండ్రి పదములఁ
దగఁబడి పితృహంత వీఁడు, దయఁ జూడక నే
తెగటార్పుము తండ్రీ! యని
వగలం బొగిలెడి మనీషివర్యునిఁ గొమరున్. 55

క. కరుణామయిఁ గాంచి నీ దగు
దురితము నశియించె నెమ్మి! దోషివి యయ్యున్

ప్పలుగ నసుంగు లుబ్బుకొని
పైకొని పొంగుచు రేఁగి భూధరం
బులపలె మిన్ను ముట్టఁ జెను
మ్రోఁతలఁ బెట్టుచు లోకభీతిగన్. 3

మ. బలిమి న్వీఁచు తుపాను త్రోపిడులకుం
గాఢోద్ధ కంపించి, య
గ్గలపుం దుంగ తరంగ సంఘరప మా
కాశంబుతో రాయఁ, బె
స్గలిమి న్వర్తుకఁ దేగు నా తరణి కం
గా[illegible] మునింగెన్ మహో
జ్జ్వల రత్నాళి ధనంబు మందసములే
పాడయ్యె నొక్కుమ్మడిన్. 4

క. కొందరు సాగర గర్భము
నందునఁ గూలిరి సహించు నాశన్ బలిమిం
గొందఱు నేర్పున నీదిరి
మఱిందఱి వంకలకొలంది మనుజులు చింతన్. 5

మ. జలధిం గూలిన సర్వ పాంథజన యో
షా క్రంద సంలగ్న మం
గళ సూత్రంబులు కాంతి లోకమునకుం
గప్పెన్ విషాదంపు దు

మున్నల నేపథ్యము; మృత్యుదేవి ప్రతిభన్
బొంగార విప్పార్చి భీ
తిలఁ గ్రూరంబగు నాట్యంబుఁ జూచి యు
త్సేకించె నొక్కమ్మడిక్. 6

క. ప్రాణి సంరక్షణార్థమై పరిక్కనున్న
పడవను గుబేలుసం దూఁకి వర్తకుండు
మైమఱచి సొమ్మసిలి యున్న నుండెలంబుఁ
చేరెఁ బ్రాణాలఁ జేకొని చిందులోడె. 7

చ. పసువులఁ గొల్లఁ బెట్టుకొని
వర్తకుఁ డేడ్చుచు నొక్కఁ డొక్క సం
పసువులఁ జేతఁబట్టుకొని
యాత్రని చెందుచు గమ్య మేరికన్
విసుగుచు నుండ దైవవిధి
వింతగ నొంటరిగా గమించు మా
నిసిని హఠాత్తుగా నరసి
నెవ్వగఁ బెల్చెను గద్గదంబునన్. 8

వ. పిలిచి నమస్కరించి తన
పేరును నూరును విన్నవించి, వ్యా
కులపడు చిత్తమాపుకొని
కోటుల లెక్కను సిరిసట్టి వ్ర

మ. తులకించు స్వర్గనగరంబు నంతటను వి
హ్యస్త్రీపముల్ వాడవా
డలఁ జెన్నారును రంగవేదికలు, వే
డ్కన్ మేళతాళాల పెం
పులు శ్రోత్రంబుల కింపుగాఁ బాడము భా
బూ! చంద్రకాంతోపలం
బుల సౌధాల విచిత్రదర్శనము సిం
హుంగామాప్పు కన్గొయికన్. 29

గీ. పంచమస్వరంబున వేశ్యభామలెల్ల
తీగరాగాలఁ దీయుచుఁ దిరుగుచుంద్రు
వలపు కిన్నెరసానులు వచ్చి వియ్య
మందెదరు తన్మయానంద మనుభవింప. 30

ఉ. సొమ్ముల నెమ్మెకత్తియలు
రంపుగఁ బెట్టి బజారులందు సం
దమ్ముగ రాత్రులందున స
తమ్ము చరింతురు, చూచినంత క
న్దమ్ములు గోరగించి పయి
పంబడ చిత్తము భ్రాంతిఁగొల్పు, దే
శమ్ము పరిస్థితుల్ మది వి
చారణసేయుము నిబ్బరించుచున్. 31

చ. తులుకు మిటారి కత్తియలు
గొందఱు నిస్వలపింపఁజేయ సా

జేరి నమస్కరించి "కవి
శేఖరు శ్లోకముచే కుటుంబ మీ
తీరున నుంటయుం దెలిపి
దీవన లి"మ్మని కోరె భక్తితో. 18

మ. అనఘా! మా కడ ద్రవ్యముంట, భవదీ
యంబైన వాక్ఛక్తి నా
కును నా బోఁటికి నిష్ఫలంబగుట కగుం
గూర్మి న్ననుం గాంచి మీ
రనువొప్పారఁగ తొల్లి గైకొను ఋణా
ర్థం బుంచు పత్రింబు మీ
ఘనతం దెల్పెడి శ్లోక మే సిడెదు కా
న్కల్ గొండు ప్రార్థించెదన్. 19

గీ॥ అనుచు ఋణపత్ర మిచ్చి కావ్యాంతరంబు
నందునం జేరు శ్లోకంబు వందనముల
మెచ్చి పసిఁడి నిష్కంబుల నిచ్చి దేవుఁ
బూజసేసిన గతిఁ గవిఁ బూజసేయు. 20

ఉ. ఆతఁడు ప్రేమవీథిని వి
హార మొనర్చుచు నుత్తమర్ణు లె
రీతిగ నుండువారొకో? వ
రించెను నీదగు సద్గుణాళి నా
చేతముఁ గాన గైకొనుము
శీత మయూఖ దినేశు లుండు దా

